SK1 one NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం
# సీమకిరణం
SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 123 | పేజీలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 23-07-2026

## మామిడి, అరటి వంటి ఉత్పత్తులకు అంతర్జాతీయ మార్కెట్ కల్పనే లక్ష్యం

### ఏపీలో యూఏఈ ఫుడ్ క్లస్టర్.. దావోస్ ఒప్పందానికి కీలక ముందడుగు



- ★ దావోస్‌లో కుదిరిన ఒప్పందానికి కార్యరూపం
- ★ ముఖ్యమంత్రి చంద్రబాబుతో యూఏఈ ఆర్థిక మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ భేటీ
- ★ ఏపీ ప్రభుత్వం, యూఏఈ మధ్య కుదిరిన కీలక భాగస్వామ్యం



అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ దిశగా కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ ఏడాది దావోస్‌లో జరిగిన వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో కుదిరిన మరో కీలక ఒప్పందం కార్యరూపం దాల్చే దిశగా ముందడుగు పడింది. మిగతా 2 లో

## నీట్ పేపర్ లీక్ దోషులకు అత్యంత కఠిన శిక్ష విధించాలి

### విద్యార్థుల ఆందోళనల వేళ.. నీట్ లీక్‌పై ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

- పరీక్షల నిర్వహణకు పటిష్ఠమైన వ్యవస్థను నిర్మించాలని సూచన
- పార్లమెంటు ముట్టడికి యత్నించిన విద్యార్థులపై లాఠీఛార్జ్, టియర్ గ్యాస్ ప్రయోగం
- విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని ఆందోళనకారుల డిమాండ్
- నిరసనకారులతో కేంద్ర మంత్రి జేపీ నడ్డా చర్చలు.. కొనసాగుతున్న ఉత్కంఠ



ఢిల్లీ: దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంపై ప్రధాని నరేంద్ర మోదీ స్పందించారు. ఈ ఘటనకు బాధ్యులైన మిగతా 2 లో



## ఆగస్టు 30లోగా తనిఖీలు పూర్తి కావాలి బీసీ గురుకులాలపై మంత్రి పొన్నం ఆదేశాలు

- విద్యార్థులకు విద్యతో పాటు సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడమే లక్ష్యమన్న పొన్నం
- ప్రతి ఆర్‌సీవో కచ్చితంగా వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆదేశం
- తాను కూడా ప్రతి నెల కనీసం 15 గురుకులాల్లో తనిఖీలు నిర్వహిస్తానని వెల్లడి

## నీట్ అక్రమాలపై ప్రధాని సమాధానం చెప్పాలి

### ప్రధాని నివాసం వద్ద కాంగ్రెస్ భారీ నిరసన

- మోదీ నివాసం వద్ద ధర్నా చేస్తున్న రాహుల్ గాంధీతో కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ భేటీ
- ఆందోళనలో రాహుల్ గాంధీని కలిసిన కేంద్రమంత్రి జితేంద్ర సింగ్
- ర్యాలీలో పాల్గొన్న ప్రియాంక గాంధీ, ఖర్గే, ఇతర ముఖ్య నేతలు
- పార్లమెంటులో చర్చకు పట్టుబడుతున్న విపక్షాలు



ఢిల్లీ: నీట్ పరీక్ష అక్రమాలు, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలపై దేశ రాజధాని ఢిల్లీలో కాంగ్రెస్ చేపట్టిన నిరసన కార్యక్రమం ఆసక్తికర పరిణామాలకు వేదికైంది. లోక్ కల్యాణ్ మార్గ్లోని ప్రధాని నరేంద్ర మోదీ నివాసం వద్ద ధర్నా చేస్తున్న రాహుల్ గాంధీని కేంద్ర సహాయ మంత్రి మిగతా 2 లో



## మంగళగిరిలో శాశ్వత ఇంటి పట్టాలు పంపిణీ చేసిన మంత్రి నారా లోకేశ్

- నారా లోకేశ్ వచ్చిన తర్వాతే మాకు గుర్తింపు వచ్చింది...
- మంగళగిరిలో ఇంటి పట్టాల లబ్ధిదారుల హర్షం
- ఎన్నికల హామీని నిలబెట్టుకున్నారని లబ్ధిదారుల హర్షం
- లోకేశ్ వచ్చిన తర్వాతే తమకు గుర్తింపు దక్కిందని స్థానికుల ఆనందం
- దశాబ్దాల తమ నిరీక్షణకు తెరపడిందని లబ్ధిదారుల భావోద్వేగం

మంగళగిరి: మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు



## సనాతన ధర్మం గురించి మాట్లాడే కూటమి నేతలు ఇక్కడకు వచ్చి అక్రమ మైనింగ్ చూడాలి: బొత్స

- యలమంచిలి నియోజకవర్గంలో పంచదార్ల కొండపై కూటమి నేతలు అక్రమ మైనింగ్ చేస్తున్నారన్న బొత్స
- కొండల రక్షణ కోసం తాము ధర్మ పోరాటం చేస్తున్నామని వెల్లడి
- స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ కలిసి దోపిడీ చేస్తున్నారని ఆరోపణ

## ఉగ్రవాదం ఆపితేనే నదీ జలాలపై కొత్త ఒప్పందం.. పాక్‌కు తేల్చి చెప్పిన భారత్



- ప్రస్తుత రూపంలో సింధూ జలాల ఒప్పంద పునరుద్ధరణకు భారత్ నిరాకరణ
- ఉగ్రవాదం ఆపితేనే కొత్త ఒప్పందంపై చర్చిస్తామన్న ప్రభుత్వ వర్గాలు
- పాక్‌లో నీటి కొరతకు భారత్ కారణం కాదన్న కేంద్రం

## హమాస్ కొత్త అధినేతగా ఖలీల్ అల్ హయ్యా

### 2024 అక్టోబర్‌లో ఇజ్రాయెల్ దాడుల్లో యాహ్యా సిన్వర్ హతం



- అంతర్గత ఎన్నికల ద్వారా బాధ్యతలు చేపట్టిన హమాస్ సీనియర్ నేత
- ఖతార్ కేంద్రంగా పనిచేస్తున్న ఖలీల్ అల్ హయ్యా
- చర్చల్లో హమాస్ తరపున ముఖ్య సంప్రదింపులకర్తగా హయ్యా
- ఇజ్రాయెల్ దాడుల నుంచి ప్రాణాలతో బయటపడిన 64 ఏళ్ల నేత

## ఇరాన్‌పై ఆగని అమెరికా దాడులు.. హర్మూజ్ జలసంధిలో తీవ్ర ఉద్రిక్తత

ఇరాన్‌పై మరోసారి సైనిక దాడులు చేపట్టిన అమెరికా



- వరుసగా పదో రోజు కూడా కొనసాగిన దాడుల పరంపర
- అమెరికా స్థావరాలపై ప్రతీకార దాడులు చేశామన్న ఇరాన్
- హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలపై ఆంక్షలు



## ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు నమ్మిన రైతులు తీవ్రంగా నష్టపోయారు: హరీశ్ రావు

- దేవాదుల నుంచి నీళ్లు రాక రైతులు నష్టపోయారన్న హరీశ్
- దేవాదుల కింద ఎన్ని రిజర్వాయర్లు ఉన్నాయో కూడా ఉత్తమ్ కు తెలియదని ఎద్దేవా
- నీళ్ల నిర్వహణపై ప్రభుత్వానికి అవగాహన లేదని విమర్శ

హైదరాబాద్: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యలను నమ్మి దేవాదుల ప్రాజెక్టు కింద నారుమడులు పోసుకున్న రైతులు ఇప్పుడు నీళ్లు లేక మిగతా 2 లో

# వరికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగుచేయాలి

### పంటల నిర్వహణ, గృహ అవసరాల కోసం సంప్రదాయేతర ఇంధన వనరులు వినియోగించుకోవాలి

లోటు వర్షపాతం, విద్యుత్తు వినియోగం, ఉత్పత్తి, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, తాగునీరు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమీక్షిస్తోంది



హైదరాబాద్: రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం సమీక్ష నిర్వహిస్తున్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. లోటు వర్షపాతం, విద్యుత్తు వినియోగం, ఉత్పత్తి, జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల లభ్యత, తాగునీరు వంటి అంశాలపై ఎప్పటికప్పుడు ప్రభుత్వం సమీక్షిస్తోందని చెప్పారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో వరి, పత్తికి ప్రత్యామ్నాయంగా ఇతర పంటలు సాగు చేసుకోవాలని భట్టి విక్రమార్క సూచించారు. వేసవిని తలపించే రీతిలో విద్యుత్తు వినియోగం పెరిగిపోతున్న దృష్ట్యా పంటల నిర్వహణ, గృహ అవసరాల కోసం సంప్రదాయేతర ఇంధన వనరులు వినియోగించుకోవాలన్నారు. ఇలాంటి సదస్సులు జిల్లాల వారీగా నిర్వహించి అన్నివర్గాల ప్రజలను భాగస్వాములను చేసి పూర్తిస్థాయి చైతన్యం తీసుకురావాలని అధికారులను ఆదేశించారు.



## 'సమాధానం చెప్పాల్సింది లాఠీలతో కాదు'.. కాక్రోచ్ పార్టీ ర్యాలీకి కేటీఆర్ మద్దతు

- విద్యార్థులపై పోలీసు చర్యలను ఖండించిన కేటీఆర్
- ప్రతి పౌరుడికి ప్రశ్నించే హక్కు ఉందని వ్యాఖ్య
- విభేదాల గొంతు నొక్కే ప్రయత్నం ఆపాలంటూ కేంద్రానికి చురకలు
- విద్యార్థులకు సంఘీభావం ప్రకటించిన బీఆర్ఎస్ నేత
- ఈ ప్రతిఘటనను పది నెలల క్రితమే ఊహించినట్లు వెల్లడి

# రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

## బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు



**కె.సి. మద్దిలేటి ప్యాపిలి, జూలై 22 (సీమ కిరణం న్యూస్) :** రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కె.సి. మద్దిలేటి, మండల అధ్యక్షులు కె.బి. దామోదర్ నాయుడు అన్నారు. మంగళవారం ప్యాపిలి మండలంలోని జలదుర్గం గ్రామంలో రైతులకు ప్రభుత్వం రాయితీపై అందజేస్తున్న వేరుశనగ విత్తనాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అర్హత కలిగిన ప్రతి రైతుకు ప్రభుత్వం మూడు వేరుశనగ విత్తన ప్యాకెట్లను రాయితీపై అందజేస్తోందని తెలిపారు. ఒక్కో విత్తన ప్యాకెట్ ధర రూ.1,840 , ప్రభుత్వం రైతులకు సబ్సిడీ ద్వారా నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు కె.బి. దామోదర్ నాయుడు, వీహెచ్ఏ అనూష, పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు న్యాయం చేయాలి

## నవ యువ నాయకుడు షేక్ నౌషద్



**కర్నూలు ప్రతినిధి, జూలై 22,(సీమకిరణం న్యూస్) :** నీట్ పరీక్షకు సంబంధించిన వివాదాలు, విద్యార్థుల నిరసనల నేపథ్యంలో విద్యార్థులపై బలప్రయోగం జరిగిందనే ఆరోపణలు ఆందోళన కలిగిస్తున్నాయని నవ యువ నాయకుడు షేక్ నౌషద్ పేర్కొన్నారు. విద్యార్థులు తమ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేయడం ప్రజాస్వామ్య హక్కు అని ఆయన అన్నారు. విద్యార్థుల సమస్యలను బలప్రయోగంతో అణచివేయకుండా, వారి ఆందోళనలకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు. నీట్ పరీక్షకు సంబంధించిన ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి, నిజానిజాలను ప్రజల ముందుంచి, బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని పారదర్శకంగా వ్యవహరించాలని ప్రభుత్వాన్ని కోరారు. దేశ యువత ఐక్యంగా ఉండి విద్యా వ్యవస్థలో పారదర్శకత, న్యాయం కోసం ప్రజాస్వామ్యబద్ధంగా తమ గొంతు వినిపించాలని షేక్ నౌషద్ పిలుపునిచ్చారు.

# జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ

## డీఐఈఓ శంకర్ నాయక్



**ప్యాపిలి, జూలై 22 (సీమ కిరణం న్యూస్) :** జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి శంకర్ నాయక్ బుధవారం ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులు, బోధనా విధానం, విద్యార్థుల హాజరు, కళాశాల నిర్వహణను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో సమావేశమై వారికి పలు సూచనలు చేశారు.గత ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో ప్యాపిలి ప్రభుత్వ జూనియర్ కళాశాల మంచి ఫలితాలు సాధించడం అభినందనీయమని డీఐఈఓ తెలిపారు. కళాశాలలో విద్యా వాతావరణం ఎంతో బాగుందని, ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం క్రమశిక్షణ, అంకితభావంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. ఇలాంటి ప్రిన్సిపాల్ మీకు ఉండటం మీ అదృష్టమని విద్యార్థులతో అన్నారు. విద్యార్థులు లక్ష్యంతో చదివి మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం, డీఐఈఓ కార్యాలయ సిబ్బంది కాంత్, సంజీవరెడ్డి, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# నిరసనలను అణచివేసే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం



**డోన్ టౌన్, జూలై 22,(సీమ కిరణం న్యూస్):** దేశంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేస్తున్న విద్యా సంబంధిత సమస్యలపై కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుతంగా చేపట్టిన నిరసన సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ అరెస్టు చేయబడడాన్ని నంద్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. గార్లపాటి మద్దులేటి స్వామి తీవ్రంగా ఖండించారు. బుధవారం పార్టీ కార్యాలయములో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజా సమస్యలపై ముఖ్యంగా విద్యార్థుల హక్కుల కోసం ప్రతిపక్ష నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడం రాజ్యాంగబద్ధమైన హక్కని పేర్కొన్నారు. అలాంటి నిరసనలను అణచివేసే చర్యలు ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించాలని, ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించే విధంగా వ్యవహరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమం లో డీసీసీ కార్యదర్శి గోపినాథ్, డోన్ మండల అధ్యక్షులు పఠాన్ మహమ్మద్ హుస్సేన్, పట్టణ ఉపాధ్యక్షులు హనుమాన్, మైనారిటీ అధ్యక్షులు రహీమ్,నాయకులు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ ను పరామర్శించిన యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం



**డోన్ టౌన్, జూలై 22,(సీమ కిరణం న్యూస్):** డోన్ మండల పరిధిలోని ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ బోయ ఉలవ మద్దిలేటి గత నెలలో జరిగిన టిప్పర్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో వెన్నెముకకు సర్జరీ చేయించుకొని వచ్చిన ఆయనను డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి టి.శివరాం బుధవారం ఎర్రగుంట్ల గ్రామంలోని మద్దిలేటి ఇంటికి వెళ్లి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితులపై కుటుంబ సభ్యులను వాకబు చేశారు.శివరాం మాట్లాడుతూ మద్దిలేటికి వెన్నెముకకు మాత్రమే సర్జరీ చేసి పంపారని 15 రోజుల తర్వాత రమ్మన్నారని విరిగిన బర్రె ఎముకలకు తదుపరి చికిత్స అందిస్తామని డాక్టర్లు చెప్పినట్లు కుటుంబ సభ్యులు తెలిపారన్నారు.ఇప్పటికీ నడుము నుండి క్రింది భాగానికి రెండు కాళ్లకు ఇంకా స్పర్శ రావడంలేదని మద్దిలేటి పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. తదుపరి చికిత్సతోనైనా ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో మోటార్ వర్కర్స్ యూనియన్ కమిటీ సభ్యుడు ఎర్రగుంట్ల వెంకటేశ్వర్లు,ఎర్రగుంట్ల డ్రైవర్లు,చిన్న మల్కాపురం డ్రైవర్లు రాముడు,శ్రీనివాసులు తదితరులు ఉన్నారు.

# క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత మంత్రి టీజీ భరత్ గుప్తా







.కర్నూల్లో పికిల్ బాల్ కోర్ట్ ప్రారంభించిన మంత్రి టీజీ భరత్

రూ.2.5 కోట్లతో అవుట్ డోర్ స్టేడియం అభివృద్ధి

**కర్నూలు ప్రతినిధి, జూలై 22, (సీమకిరణం న్యూస్):** రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ గుప్తా అన్నారు. కర్నూలు నగరంలోని అవుట్ డోర్ స్టేడియంలో నూతనంగా నిర్మించిన పికిల్ బాల్ కోర్ట్‌ను మంత్రి టీజీ భరత్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు, బొందిలి కార్పొరేషన్ ఛైర్మన్ విక్రమ్ సింగ్, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం మంత్రి టీజీ భరత్ గుప్తా మాట్లాడుతూ అవుట్ డోర్ స్టేడియంలో రూ.2.5 కోట్లతో సింథటిక్ వాకింగ్ ట్రాక్, వాలీబాల్ కోర్ట్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ క్రీడల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. కర్నూల్లో క్రీడాకారుల కోసం ప్రపంచస్థాయి ప్రమాణాలతో సింథటిక్ వాకింగ్ ట్రాక్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. అవుట్ డోర్ స్టేడియంలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అవసరమైతే ప్రత్యేక నిధులు సమకూర్చి స్టేడియాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. ఇక ఎస్టిబిసి కళాశాల మైదానంలో ఆక్రమణలు లేకుండా చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రజలు కూడా మంచి చేసే ప్రభుత్వానికి అండగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్డీవో భూపతి రావు, తదితరులు పాల్గొన్నారు.

# నీట్ పేపర్ లీకేజీ బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జీని తీవ్రంగా ఖండించిన ఏపీ లంబాడి హక్కుల పోరాట సమితి

**కర్నూలు ప్రతినిధి, జూలై 22, (సీమకిరణం న్యూస్):** నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీకి నిరసనగా ఢిల్లీలో శాంతియుతంగా ఆందోళన చేపట్టిన విద్యార్థులు, యువతపై పోలీసులు లాఠీచార్జీ జరపడం అత్యంత ఖండనీయమని ఆంధ్రప్రదేశ్ లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్. కైలాస్ నాయక్ అన్నారు. కర్నూలు నగరంలోని బిర్లా కాంపౌండ్‌లో ఉన్న ఎల్‌హెచ్‌పీఎస్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలు రాసిన లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడటం దురదృష్టకరమని పేర్కొన్నారు. న్యాయం కోరుతూ రోడ్డెక్కిన విద్యార్థులపై లాఠీచార్జీ చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని విమర్శించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి పలు డిమాండ్లను ఆయన వినిపించారు. నీట్ పరీక్ష పేపర్ లీకేజీ వ్యవహారానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను వెంటనే పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఆందోళనలో పడినందుకు ప్రధానమంత్రి దేశ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని కోరారు. లీకేజీ వ్యవహారంపై సుప్రీంకోర్టు సిట్టింగ్ న్యాయమూర్తితో సమగ్ర న్యాయ విచారణ జరిపించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాధిత విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలిచి న్యాయం చేయాలని కోరారు. విద్యార్థులకు పూర్తి న్యాయం జరిగే వరకు ఆంధ్రప్రదేశ్ లంబాడి హక్కుల పోరాట సమితి వారి వెంటే ఉంటుందని, అవసరమైతే దేశవ్యాప్తంగా బంజారా సమాజం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆర్. కైలాస్ నాయక్ హెచ్చరించారు.



# గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన క్రీడాకారులను సన్మానించిన డాక్టర్. శంకర్ శర్మ



**కల్లూరు, జూలై 22, (సీమకిరణం న్యూస్):** కర్నూలుకు చెందిన ఐదు మంది కరాటే క్రీడాకారులు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం సంతోషంగా ఉందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. గాయత్రీ ఎస్టేట్ లోని గురుదత్త పాలిక్లినిక్ లో గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించిన చిన్నారులను డాక్టర్. శంకర్ శర్మ ప్రత్యేకంగా సన్మానించారు. ఈసందర్భంగా డాక్టర్. శంకర్ శర్మ మాట్లాడుతూ కర్నూలు కు చెందిన క్రీడాకారులు బీ. మహావీర్, బహద్దూర్, సాయి శ్రీ, ముక్తేశ్వర్, లక్ష్మీ కేశవ్ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించడం గర్వంగా ఉందన్నారు. ప్రతి ఒక్కరు గిన్నిస్ బుక్ రికార్డు కోసం కృషి చేస్తుంటారని అలాంటిది చిన్న తనంలోనే వీరు సాధించడం కర్నూలు జిల్లాకే గర్వకారణమన్నారు. భవిష్యత్తులో వీరు మరిన్ని విజయాలు సాధించాలని డాక్టర్. శంకర్ శర్మ కోరారు. హైదరాబాద్ లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన గిన్నిస్ వరల్డ్ రికార్డు పోటీల్లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 5వేల మంది క్రీడాకారులు పాల్గొంటే అందులో 12 వందల మంది ఏకదాటిగా 20 నిమిషాల పాటు కరాటే చేసినందుకు గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించారు. అందులో కర్నూలు క్రీడాకారులు ఉండడం సంతోషం గా ఉందని డాక్టర్. శంకర్ శర్మ తెలిపారు. మార్షల్ ఆర్ట్స్ వల్ల విద్యార్థులకు ఎంతో ప్రయోజనం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ బహద్దూర్ పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనం నడిపిన నలుగురికీ జైలు శిక్ష

**డోన్ టౌన్, జూలై 22,(సీమ కిరణం న్యూస్):** డోన్ మెజిస్ట్రేట్ ఎస్. నూరుల్లా కోర్టులో విచారణకు వచ్చిన డోన్ టౌన్ పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రెండు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో రెస్పాండెన్స్ అయిన ఎరుకల కలిగిరి జగదీష్(24), ఎస్/ఆఫ్ వై. రామచంద్రుడు కొత్తపేట డోన్ టౌన్ అనునతనికి ఆరు రోజులు జైలు శిక్ష ..బి. మధు (22) ఎస్/ఆఫ్ బి. శ్రీనివాసులు కొండపేట డోన్ టౌన్ అనునతనికి రూ-100000/-జరిమానా. మద్యం సేవించి వాహనాలు నడపటం ఒక తీవ్రమైన నేరం. ఇలాంటి చర్యలకు డ్రైవరు ప్రాణాలతో పాటు అమాయక ప్రజలు ప్రాణాలను కూడా ప్రమాదంలోనికి నేడతాయి. ఎవరు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లు గుర్తించిన వారిపై తక్షణ మే కేసులు నమోదు చేసి, కోర్టు ముందు హాజరపరుస్తారు. మద్యం తాగి వాహనం నడపడం వలన భారీ జరిమానాలు, జైలు శిక్ష తప్పవు. రోడ్డు ప్రమాదాలు పెరగకుండా ఉండాలంటే ప్రజలందరూ చట్టాన్ని కచ్చితంగా పాటించాలి. ఎవరైనా మద్యం సేవించి వాహనం నడిపితే వారి పై డోన్ టౌన్ పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడం ఎలాంటి వెనుకడుగు వేయరు. ప్రజలందరూ తమ ప్రాణాల రక్షణ కోసం ఇతరుల ప్రాణాల రక్షణ కోసం మద్యం సేవించి వాహనాలు నడపరాదని గట్టిగా హెచ్చరిస్తున్నాము.

# రాహుల్ గాంధీ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా



**వెల్దుర్తి, జూలై 22 (సీమకిరణం న్యూస్):** కర్నూలు జిల్లా వెల్దుర్తి మండల కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఖాదర్ భాష మాట్లాడుతూ న్యూఢిల్లీలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని పోలీసులు అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు షేక్ ఖాదర్ బాషా తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల సమస్యలపై శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న వారిపై పోలీసులు బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని అన్నారు. విద్యార్థులు తమకు మెరుగైన విద్యా సౌకర్యాలు, న్యాయమైన హక్కులు కల్పించాలని మాత్రమే కోరుతున్నారని, అలాంటి ప్రజాస్వామ్యబద్ధమైన డిమాండ్లను అణచివేయడం తగదని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు రాజ్యాంగం కల్పించిందని, ఆ హక్కును హరించే విధంగా వ్యవహరించడం ఆందోళనకరమని అన్నారు. ప్రజల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం పోరాటాన్ని కొనసాగిస్తామని షేక్ ఖాదర్ బాషా స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ అరెస్టును వెంటనే ఉపసంహరించుకోవాలని, నిరసనకారులపై నమోదు చేసిన కేసులను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# మీ ఇంటిని ఎప్పుడూ ఫ్రెష్ గా ఉంచాలంటే.. ఈ టిప్స్ ట్రై చేయండి..!




వంటగదిలో చెత్త డబ్బా శుభ్రంగా లేకపోతే దుర్వాసన ఇంటి నిండా వ్యాపిస్తుంది. ముఖ్యంగా తడి చెత్త వల్ల వచ్చే వాసన చాలా ఇబ్బంది పెడుతుంది. కానీ భయపడాల్సిన పని లేదు. ఇంట్లోనే సులువుగా దొరికే కొన్ని చిట్కాలతో ఈ సమస్యను తగ్గించుకోవచ్చు. ఈ చిట్కాలు మీ వంటగదిని శుభ్రంగా, సువాసనతో ఉంచడానికి సహాయపడతాయి. వంటగదిలో చెత్త డబ్బా శుభ్రంగా లేకపోతే.. దాని వాసన ఇల్లంతా పాకే ప్రమాదం ఉంది. ముఖ్యంగా తడి చెత్త, కూరగాయల తొక్కలు, టీ పొడి లాంటివి ఎక్కువసేపు ఉండిపోతే భయంకరమైన దుర్వాసన వస్తుంది.

**చెత్తను రోజూ తీసేయండి**

తడి చెత్తను ఒకరోజు కంటే ఎక్కువ చెత్త డబ్బాలో ఉంచితే అది పాడై, దుర్వాసన రావడం మొదలవుతుంది. కాబట్టి ప్రతిరోజూ ఒకసారి చెత్తను తీసేయడం అలవాటు చేసుకోవాలి. అలాగే చెత్త డబ్బా మూత తెరిచి ఉంచితే వాసన వ్యాపిస్తుంది. కాబట్టి మూతను ఎప్పుడూ మూసి ఉంచడం మంచిది.

# కొవ్వును వెన్నలాగా కరిగించే బట్టర్ ఫ్రూట్..! ఆరోగ్య ప్రయోజనాలు తెలిస్తే అవాక్కే..



ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. తద్వారా రక్తనాళాలు కూడా ఆరోగ్యవంతంగా ఉంటాయి. ఇది గుండె సమస్యలను స్ట్రోక్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఇందులో విటమిన్ ఇ కెరోటనాయిడ్స్ ఉండటం వల్ల ఇది కంటి ఆరోగ్యానికి, చర్మానికి మేలు చేస్తుంది. ఈ బట్టర్ ఫుడ్ రెగ్యులర్ గా డైట్ లో చేర్చుకోవడం వల్ల దయాబెటిస్ వంటివి కూడా నియంత్రణలో ఉంటాయి. అవకాడో ఆరోగ్యకరమైన, పోషకాలు అధికంగా ఉండే పండు. మార్కెట్లో దీని ధర చాలా ఎక్కువగా ఉంటుంది. అందుకే ప్రజలు దీనిని తినడానికి ఇష్టపడరు. మీరు అవకాడోను క్రమం తప్పకుండా తీసుకుంటే, అది ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలను అందిస్తుందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఆరోగ్యం బాగుంటే, మీకు డాక్టర్‌తో అవసరమే ఉండదని చెబుతున్నారు. ప్రధానంగా ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. ఇందులో మోనో అన్సాచ్యురేటెడ్ కొవ్వులు ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి తోడ్పడుతుంది. అవకాడోలో ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇందులో మోనో అన్‌శాచ్యురేటెడ్ కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. అవకాడోలో విటమిన్ వంటి విటమిన్లు సమృద్ధిగా ఉంటాయి. అవకాడోలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. గుండె సంబంధిత వ్యాధుల నుండి రక్షిస్తుంది. అవకాడోలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థను మెరుగుపరచుతుంది. బరువు తగ్గాలనుకునేవారికి ఇది బెస్ట్ ఫుడ్. అవకాడో రోగనిరోధక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. అవకాడోలో పొటాషియం పుష్కలంగా ఉంటుంది. తద్వారా రక్తపోటు అదుపులో ఉంటుంది. అవకాడోలో డైటరీ ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్ తగ్గించి.. మంచి కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతుంది. .

# జ్ఞాపక శక్తి కావాలా? అయితే గిన్నెడు పెరుగులో అర స్పూన్ ఇది కలిపి తిన్నారంటే..



పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. ఇలా తీసుకోవడం వల్ల.. పెరుగు ఆరోగ్యానికి మేలు చేస్తుందని అందరికీ తెలిసిన విషయమే. ఇది అనేక రకాల ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ కల్పిస్తుంది. ఇందులో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఎముకలను బలపరుస్తుంది. పెరుగులోని మంచి బ్యాక్టీరియా పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. అంతేకాదు, ఇందులో విటమిన్ ఎ, విటమిన్ బి12 ( కోబాలమిన్) , పొటాషియం, భాస్వరం, కాల్షియం, ప్రోటీన్, ప్రోబయోటిక్స్ వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. కానీ కొంతమంది పెరుగును చక్కెరతో కలిపి తీసుకోవడం మీరు చూసే ఉంటారు. అయితే చక్కెర ఆరోగ్యానికి మంచిది కాదని చాలా మంది దీనిని తీసుకోవడానికి జంకుతుంటారు. కానీ ఈ విధంగా పెరుగుతో కలిపి చక్కెర తీసుకోవడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలు లభిస్తాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. పెరుగుతో చక్కెరను కలిపి తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఏమిటో ఇక్కడ తెలుసుకుందాం..

**పెరుగులో చక్కెర కలిపి తినడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు ఇవే..**

పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల మానసిక ఆరోగ్యం మాత్రమే కాకుండా శారీరక ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని ఆయుర్వేద నిపుణులు అంటున్నారు. పెరుగులో చక్కెర కలపడం వల్ల గ్లూకోజ్ స్థాయిలు పెరుగుతాయి. అంతే కాదు పెరుగు, చక్కెర మిశ్రమం రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడుతుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ మెరుగుపడుతుంది. అలాగే శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడంలో కూడా సహాయపడుతుంది. పిల్లలకు పెరుగు, చక్కెర కలిపిన మిశ్రమాన్ని ఇవ్వడం వల్ల వారి జ్ఞాపకశక్తి పెరుగుతుంది. అలసట, ఒత్తిడి వంటి సమస్యలను కూడా తగ్గిస్తుంది. పెరుగులో చక్కెర కలిపి తీసుకోవడం వల్ల జలుబు, జ్వరం, దగ్గు వంటి సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. భోజనం తర్వాత ఒక కప్పు పెరుగులో అర టీస్పూన్ చక్కెర కలిపి తీసుకోవడం వల్ల అసిడిటీ సమస్యల నుంచి సులభంగా ఉపశమనం పొందవచ్చు. ఈ విధంగా పెరుగు తీసుకోవడం వల్ల గుండెల్లో మంట సమస్య వెంటనే తగ్గుతుంది.

